# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప బుధవారం 22 నవంబరు 2023




## భూ పంపిణీతో ఎపేదలకు శాశ్వత ప్రయోజనం

**- నిషేధిత భూములకు ఇక నుంచి సర్వహక్కులు**

**- అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే**

రామాపురం, నవంబరు 21, ప్రభాతవార్త: ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకొని హక్కులు లేని రైతులకు భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలానికి సంబంధించి రామాపురంలో జరిగిన అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతగా 189 పట్టాదారులకు గాను 329.12 ఎకరాల విస్తీర్ణపు భూములకు పట్టాలు అందజేసి వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 308 మంది పట్టాదారులకు 296.30 ఎకరాల విస్తీర్ణం రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ భూములను అమ్ముకోరాదన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని పేదల ముఖాలలో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. దళిత వాడల్లో స్మశాన వాటికలకు స్థలాలను కూడా జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అరవిందకిశోర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, ఆర్ఐ రవికుమార్, వీఆర్వోలు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ఓటర్లపై ప్రత్యేక దష్టిసారించాలి

**రెండు రోజుల్లో పెండింగ్ ఫామ్స్ క్లియర్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్**



పీలేరు, నవంబరు 21 ప్రభాతవార్తః
ఓటరు జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అన్నిఫామ్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పీలేరు మండలంలోని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయంలో ఓటర్ జాబితాకు సంబంధించిన పెండెన్సీ ఫామ్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. పెండెన్సీ ఫామ్స్ అన్ని రెండు రోజులలోపల క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీఎల్ఓలు ఒకటికి రెండు సార్లు ఓటరులిస్టు వెరిఫై చేసి తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు కషిచేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించిన కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో డూప్లికేట్ ఓటర్లు ,ఇతర ప్రదేశాలకు వలసపోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహమై ఊళ్లకు వెళ్లినవారు. పునరావతం అయిన పేర్లు వంటివి తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారమ్-6, ఫారమ్-7, ఫారమ్-8ల పెండెన్సీలు, ఆన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడుపూర్తిచేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి ఓటర్ల జనాభా నిష్పత్తి లింగ నిష్పత్తి రాజకీయ పార్టీల ఫిర్యాదులు,ఎపిక్ కార్డుల వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలుచేపట్టాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని అన్ని కళాశాలలో వారానికి రెండు ఈకార్యక్రమంలో హంద్రీ-నీవా సుజల స్రవంతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకష్ణ, నియోజకవర్గంలోనిఫిరోజ్‌ఖాన్, ప్రదీప్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## దళారి వ్యవస్థకు జగన్ సర్కార్ చరమగీతం

**నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే నిధులు మేడా మల్లికార్జునరెడ్డి**

రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త
తెలుగుదేశం హయాంలో దళారీ వ్యవస్థతో లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందేవి కావని, జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజంపేట పట్టణం రామ్‌నగర్ సచివాలయంలో జగనన్నే ఎందుకు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 400 సంవత్సరాల్లో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 90 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక సిఎం జగన్ అన్నారు. లబ్దిదారులు ఒక్కరూపాయి కూడా ఏఒక్కరికి చెల్లించాల్సిన అవసరం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. అందుకే జగన్ కావాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు కృష్ణారావు, వడ్డె రమణ, నల్లబోతుల ఈశ్వరయ్య, పోలి మురళి, రామ్‌నగర్ శ్రీను, రాజా, వెంకటేశ్, ప్రసాద్, ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.



**ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా**

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

**గుంజన, పాపఘ్ని నదులపై హైలెవల్ బ్రిడ్జిలు**

రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎం జిఎస్‌వై) రహదారులతో గ్రామీణ ప్రాంతాల్లోని దెబ్బతిన్న పంచాయతిరాజ్ రోడ్లకు మోక్షం లభిం చింది. మంగళవారం జిల్లాకు పిఎంజిఎస్‌వై రోడ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు 8 రోడ్లు మంజూరు అయ్యాయి. అందులో రాజంపేట నియోజకవర్గంలో 2 రోడ్లు మంజూరు అయ్యాయి. జిల్లాలోని చక్రాయపేట మండలంలో పాపఘ్ని నదిపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. 23 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మిస్తారు. రైల్వేకోడూరు మండలంలో గుంజననదిపై యర్రమిట్ట, వివి కండ్రిక రోడ్డులో శాంతినగర్ వద్ద 5.70 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తారు. కాశినాయన మండలంలో సగిలేరుపై హైలెవల్ బ్రిడ్జి 10.21 కోట్లతో నిర్మిస్తారు.



సింహాద్రిపురం మండలంలో మొగమేరుపై 4.80 కోట్లతోను అలాగే హిమకుంట్ల వద్ద 2.95 కోట్లతోను, తొండూరు - గంగాదేవిపల్లె 9.35 కోట్లతోను, అలాగే 9.65 కోట్లతోను అలవలపాడు - బూచిపల్లె వద్ద 12 కోట్లతను, అలాగే 8.80 కోట్లతోను హైలెవల్‌బ్రిడ్జిని నిర్మిస్తారు. అదేవిధంగా రాజంపేట నియోజకవర్గంలో హస్తవరం చెర్లోపల్లె, చొప్పావారిపల్లె, హస్తవరం మధ్య 6.3 కిలోమీటర్లను 1.80 కోట్ల వ్యయంతోను, సుండుపల్లె మండలంలో పింఛా రోడ్డు నుంచి తిమ్మసముద్రం, గుండ్ల పల్లె రోడ్డుమీదుగా తురవపల్లె, బాలిరెడ్డిదిన్నె, కొత్తపల్లెకు 9.3 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మించేందుకు 3.71 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలో గరుగుపల్లె మీదుగా మాలేమార్పురం, రామాపురం రోడ్డుకు 5.35 కిలోమీటర్లు నిర్మించేందుకు 2.5 కోట్లు, సిఆర్‌ఎ రోడ్డు నుంచి తుమ్మకొండ, వడ్డిపల్లె, కాకర్లవారిపల్లె, పెద్దఓరంపాడు వరకు 9.52 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 7.52 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రైల్వేకోడూరు మండలంలో లక్ష్మయ్య గారిపల్లె నుంచి వెంకటగిరి రోడ్డుమీదుగా మాడవారిపల్లె, ఎంవిఎస్ గిరిజన కాలనికి 9.82 కిలోమీటర్లు రోడ్డు నిర్మించేందుకు 5.39 కోట్లు, ఓబులవారిపల్లె మండలంలో గాదెల ఎస్‌టికాలని వరకు రోడ్డుకు 99.10 లక్షలు, బాలిరెడ్డిపల్లె హరిజనవాడ, ఉడుంవారిపల్లె వరకు రోడ్డు నిర్మాణానికి 3.88 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. పుల్లంపేట మండలంలో వత్తలూరు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రామాపురం మీదుగా దేవసముద్రానికి 5.06 కిలోమీటర్లు రోడ్డు నిర్మించేందుకు 1.26 కోట్లు, సిఎఆర్‌ఎ రోడ్డు నుంచి దొండ్లోపల్లె, వల్లూరుపల్లె, చొప్పావారిపల్లె, కేతరాజుపల్లెకు 9 కిలోమీటర్లు దూరం రోడ్డు నిర్మించేందుకు 3.68 కోట్లు, బోటుమీదపల్లె మీదుగా రంగంపల్లె అరుంధతివాడ, ఉప్పరపల్లె, ఎగువరెడ్డిపల్లె వరకు 5.48 కిలోమీటర్లు రోడ్డు నిర్మించేందుకు 3.73 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మంగళవారం పంచాయతిరాజ్‌శాఖ ఇంజనీరింగ్ చీఫ్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు.

## జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శిగా బాబాఫక్రుద్దీన్

కడప లీగల్, నవంబరు 21, ప్రభాతవార్త: జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న జిల్లా లీగల్‌సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీగా కె.బాబాఫక్రుద్దీన్‌ను నియమిస్తూ హైకోర్టు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం కర్నూలులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీగా పనిచేస్తూ పదోన్నతిపై కడప లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన గతంలో కడప జిల్లాలో పనిచేస్తూ కర్నూలు కోర్టుకు బదిలీపై వెళ్లి, ప్రస్తుతం సీనియర్ సివిల్ జడ్జీగా పదోన్నతి పొంది జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా, సీనియర్ సివిల్ జడ్జీగా బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.మరో ఇద్దరు సివిల్ జడ్జీలకు పదోన్నతులుకడప జిల్లాలో పనిచేస్తున్న మరో ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీలకు పదోన్నతి కల్పించి సీనియర్ సివిల్ జడ్జీగా నియమిస్తూ ఉత్తర్వులు జాంరీ చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీగా పనిచేస్తున్న శ్రీమతి ఇ.ప్రసూనకు పదోన్నతి కల్పించి అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి కోర్టుకు సీనియర్ సివిల్ జడ్జీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం

కడప నవంబర్,21, ప్రభాతవార్త
అంతర్జాతీయ దత్తత మాసోత్సవ కార్యక్రమములలో భాగంగా, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి, కడప వారి సూచనల ప్రకారముగా, మల్టీ పర్పస్ సోషల్ సర్వీస్ సొసైటీ, మరియాపురం, కడప నందు ఉన్నటువంటి ఆశా కార్యకర్తలు మరియు తదితర సిబ్బందికి అవగాహన కార్యక్రమము అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ రోజు కార్యక్రమ ము లో ముందుగా శ్రీమతి.యం.కుమారి, మేనేజర్, ప్రత్యేక దత్తత సంస్థ (శిశుగృహ), జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కడప వారు మాట్లాడుతూ దత్తత కార్యక్రమాన్ని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్నదని, పిల్లలు లేనటువంటి వారికి పిల్లలను పొందటానికి దత్తత కార్యక్రమం అనేది ఒక వరం లాంటిదని, మాతృత్వం పొందాలనుకోవటం ప్రతి దంపతుల కోరిక, అలాంటి కోరికను దత్తత కార్యక్రమం ద్వారా బిడ్డలను పొందే వరాన్ని ప్రభుత్వం అందించటం చాలా సంతోషకరమని, ఈ దత్తత కారా ) నియమ నిబంధనల ప్రకారము చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని ఈ దత్తతను జిల్లా కలెక్టరు మరియు అధ్యక్షులు వారి నుండి చట్టబద్ధమైన దత్తత ఇవ్వడం జరుగుతుందని,



అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం అవుతుందని, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దత్తత పొందాలనుకునే వారు ఎవరైనా వుంటే ప్రత్యేక దత్తత సంస్థ (శిశుగృహ) లేదా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కడప వారి కార్యాలయము, డి-బ్లాక్, క్రొత్త కలెక్టరేట్, కడప వారిని సంప్రదించాలని తెలియజేశారు. అంతేకాకుండా శ్రీమతి బి.పద్మిణి, సోషల్ వర్కర్స్, జిల్లా సమగ్ర బాలల పరిరక్షణ విభాగము, స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కడప వారు మాట్లాడుతూ 0 %-- 18 ఎముతీం% పిల్లల రక్షణ సంరక్షణ కార్యక్రమాల గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్స్ మరియు విమెన్ హెల్ప్ లైన్ నంబర్స్ గురించి తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమములో శ్రీమతి.డి. భారతి, శ్రీమతి. సుకన్యా, నర్స్ మరియు శ్రీమతి.బి.కుమారి, , జిల్లా వైద్యాధికారి కార్యాలయము, కడప వారు పాల్గొన్నారు.
జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి,

## మత్స్యకార కుటుంబాలకు అండగా ప్రభుత్వం..!

**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి**

కడప నవంబర్,21, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ మత్స్యకార భరోసా" పథకం మత్స్యకార కుటుంబాల్లో ఆర్థిక భరోసాను నింపుతోందని.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా తీర ప్రాంత మత్స్యకారులకు ఓఎన్జిసి బాధితులకు పరిహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు స్థానిక కలెక్టరేట్ స్పందన హాలు నుండి జిల్లా ఫిషరీస్ డిడి రామలింగాచార్యులు తోపాటు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బమ్మ, జిల్లా మత్స్యకార సంఘం ఉపాధ్యక్షులు జమాలయ్య, జిల్లా ఇంచార్జి



మత్స్యశాఖాధికారి ఏ. కిరణ్ కుమార్ లు హాజరయ్యి.. జిల్లాలో నిర్వహించిన మత్స్యకార దినోత్సవ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రధానంగా "వైఎస్ఆర్ మత్స్యకార భరోసా" పథకం మత్స్యకార కుటుంబాల్లో ఆర్థిక భరోసాను నింపుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మత్స్య రంగ అభివృద్ధికి, మత్స్య కారుల సంక్షేమానికి అనేక రకాలైన పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తోందని, నవరత్నాలలో భాగంగా మత్స్యకార భరోసా, మత్స్యకార భీమా, జలాశయాల్లో చేప పిల్లల విడుదల, చేపల అమ్మకానికి ఉపయోగ పడేలా అయిసు పెట్టెల తో మోపెడ్ లు, మూడు చక్రాల ఆటోలు, నాలుగు చక్రాల చేపల రవాణా వాహనాలను అందించడంతో బాటు, చేపల స్థానిక వినియోగాన్ని పెంచడానికి అనేక చిన్న, పెద్ద చేపల వాణిజ్య కేంద్రాలను ఫిష్ ఆంధ్ర పేరుతో రాయితీలతో ప్రోత్సహించడం వల్ల చేపల వినియోగం పెరిగి మత్స్యకారులకు, మత్స్య రైతులకు వారి మత్స్య ఉత్పత్తులకు మంచి ధర ఏర్పడ దానికి పరోక్షం గా దోహద పడుతోందన్నారు. మన జిల్లాలో సుమారు 12 వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న 156 మైనర్ ఇరిగేషన్ చెరువులను, 6 రిజర్వాయర్ లను.. జిల్లాలోని 30 మత్స్య సహకార సంఘాల వారికి తక్కువ ధరలకె లీజుకు కేటాయించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 3 పెద్ద జలాశయాల్లో మత్స్యకారులకు వేట చేసుకొనుటకు స్వల్ప రుసుముపై లైసెన్సుల జారీ చేయడం జరిగిందని, ప్రభుత్వ చేప పిల్లల ఫారంలలో పెంచిన చేప పిల్లలను ఇక్కడి రిజర్వేయర్లలో విడుదల చేసి మత్స్య సంపదను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో రూ.20 లక్షల యూనిట్ ధరతో 40 శాతం రాయితీతో కడప సహకార కేంద్ర బ్యాంకు ఋణ సదుపాయంతో చేపల రొయ్యల స్నాక్స్ అమ్మే "ఫిష్ ఆంధ్ర సూపర్" షాపు ప్రారంభించడంతో పాటు.. ఇంకొక రెండు షాప్ ల నిర్మాణానికి సన్నాహాలు చేపడుతున్నామన్నారు. రూ. 50 లక్షల యూనిట్ ధరతో 40 శాతం రాయితీతో రెండు రీ సర్కులేటరీ ఆక్వా కల్చర్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ అనుమతులు వచ్చాయన్నారు

## సామాజిక సాధికారత బస్సు యాత్రను విజయవంతం చేయండి

**- వైఎస్ఆర్‌టటీయూసీ నేతలు జాషువా, ఏ-1 నాగరాజులు**

కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి కార్మిక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఆటో డ్రైవర్లకు, డ్వాక్రా మహిళలకు, తోపుడు బండ్ల వ్యాపారులకు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారులకు మంగలి పని చేసుకునే కార్మికులకు, పాస్టర్లకు ప్రోత్సా హకాలు



## నేటినుంచి అవినీతి అక్రమాలపై.. విద్యా సంస్థలపై విజిలెన్స్ కమిటీ లు.. డి. ఈ. ఓ

రాజంపేట, నవంబర్,21, ప్రభాతవార్త

నేటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వపాఠశాల లలో జరిగిన అవినీతి అక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులచే విజిలెన్స్ కమిటీ ని నియమించి నట్లు అన్నమయ్య జిల్లా విద్యాశా ఖాధి పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రభాతవార్త మాట్లాడారు.ఈ ఏడాది 2023-24విద్యా సంవత్సరాలకు సంబంధించి, అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లి మండలం లో పాఠ్యపుస్తకాల కొరత విషయమై, ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వపాఠ్యపుస్తకాల అదనపు డైరెక్టర్ రవీంద్రారెడ్డిపరిశీలన లో, మండలం లోని పాఠశాల ల యాజమాన్యం ఆయన దృష్టి కి తేవడం జరిగిందన్నారు. ఇదే కాకుండా మండలానికి జె. వీ. కే. కిట్లు సుమారు 300లకు పైగా పంపినట్లు కూడా జిల్లా విద్యా శాఖ సమాచారం, అయితే అదనంగా పుస్తకాలు ఉన్నప్పటికీ, ఓబులవారిపల్లి మండలంలో దాధాపు 60%పాఠశాల లకు పూర్తి స్థాయిలో పుస్తకాలు అందలేదని రాష్ట్ర డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. కొత్తగా మండలంలో ఏర్పాటు చేసిన తాళ్లెంవారిపల్లి, పాఠశాల కు పుస్తకాలు కొరత ఉండి జిల్లా లోని పలు పాఠశాల ల నుండి బ్రతిమలాడి తెచ్చుకున్నట్లు అధికారి దృష్టికి తెచ్చారాన్నారు. పాఠ్య పుస్తకాలు మండలం కు చేర్చేందుకు ఒక్కో విద్యార్థికి రవాణా చార్జ్ కింద ?11.18రూపాయలు ప్రభుత్వం చెల్లించినట్లు అధికారి తెలిపారు. ఇంత అవనీతి, అక్రమాలు చూసి రాష్ట్ర వ్యాప్తంగా ఒక మండలం లో పనిచేసే ఎం. ఈ. ఓ. లను పక్క మండలాల కు విజిలెన్స్ కమిటీ లుగా వేసి జె. వి. కే., పాఠ్యపుస్తకాలు, నాడు, నేడు, ఐ. ఎఫ్. పి లపై విచారణ జరుపబడును. ఈ విచారణ అధనపు రాష్ట్ర డైరెక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చెపట్టడం జరుగుతుందని డి. ఈ. ఓ తెలిపారు.



# ప్రజల క్షేమమే జగనన్న ధ్యేయం

## : సర్పంచ్ సాయినెహా రెడ్డి



వీరబల్లి, నవంబర్21, ప్రభాత వార్త: ప్రజల క్షేమమే జగనన్న ధ్యేయం అని సోమవారం పంచాయితీ సర్పంచ్, వైసిపి నాయకురాలు పుత్తా సాయినెహా రెడ్డి అన్నారు. మంగళవారం మండల ంలోని సోమవారం పంచాయితీ పుత్తావాండ్లపల్లె గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రజల క్షేమమే జగనన్న ధ్యేయంగా భావించి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమమంలో వైసిపి నాయకులు విఆర్ విద్యాసంస్థల అధినేత విఆర్ రెడ్డి, మండల జెసిసి కన్వీనర్ నరేష్, ఎంపీడీఓ మల్లీశ్వరి, సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు దృష్ట సారించాలి : ప్రిన్సిపాల్ రఘురామయ్య

వీరబల్లి,నవంబర్21,ప్రభాత వార్త:



విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు దృష్ట సారించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య తెలిపారు. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమవేశాన్ని కళశాల మైధానంలో ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల చదువుల పట్ల దృష్టి సారించడమే కాకుండా వారి నడవడిక మీద కూడా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు తమ ఇంట్లో గానీ, కళాశాల కు వెళ్లే సమయంలం గానీ సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు. ఇంటికి వచ్చిన విద్యార్థులను తల్లిదండ్రులు ఏం చదువుతున్నారు ఈ కార్యక్రమమంలో మాజీ సర్పంచ్ రమణ, కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందీప్

గాలివీడు, నవంబర్ 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన సందీప్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్‌బాషా తెలిపారు. ఈ నెల 18, 19, 20వ తేదీలలో జరిగిన అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థిని పాఠశాల పీడీ గంగరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. జాతీయ స్థాయికి విద్యార్థి సందీప్ ఎంపికకావడం కోసం కృషి చేసిన పీడీ గంగరాజును ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# ప్రమాదాలను అరికట్టడమే ధ్యేయం: ఎస్ఐ రమేష్‌బాబు

చిన్నమండెం, నవంబర్ 21(ప్రభాతవార్త):



మండల పరిధిలోని రాయచోటి-బెంగళూరు రహదారిపై ప్రమాదాలను అరికట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎస్ఐ రమేష్‌బాబు తెలియజేశారు. ప్రధాన రహదారిపై ప్రమాదకర ప్రాంతమైన జల్లావాండ్లపల్లె గ్రామం వద్ద ఇనుప బారికేడ్లను మంగళవారం ఏర్పాటు చేశారు. ఇనుప మ్యారేజ్ గేట్స్‌కు రాత్రిపూట మిలుగురుపురుగులాగా వెలుగునిచ్చేటువంటి లైట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో ఈ ప్రదేశంలో ప్రమాదాలు జరిగి సుమారు నలుగురు వరకు మరణించారన్నారు.

# ఘనంగా పుట్టా జన్మదిన వేడుకలు..



మైదుకూరు నవంబర్ 21, ప్రభాత వార్త,, మైదుకూరు టీడిపి ఇంచార్జి మరియు టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ 59 వసంతాలు పూర్తి చేసుకొని 60వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు మంగళవారం మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలొ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక పట్టణ అధ్యక్షులు దాసరి బాబు అధ్యక్షతన జరిగింది. సుధాకర్ యాదవ్ నిండు నూరేండ్లు అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ పార్టీ కార్యాలయంలొ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలొ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనపాల జగన్, మాజీ మార్కెట్ చైర్మన్ బి.పి. సుధాకర్ రెడ్డి, ధనపాల రవి, ఆకుల కృష్ణయ్య, మిల్లు శ్రీను, మేకల బాబు, పాల మాబు, మారితీ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారిక బస్సు యాత్ర కాదు, సామాజిక వైఫల్య యాత్ర...



నవంబర్:21ప్రభాత వార్త

పాటిమీద పల్లె గ్రామంలో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్,నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టె రాముతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో శివరామ్ మాట్లాడుతూరాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామాజిక న్యాయం కాస్త సామాజిక అసమానతలు పెరిగాయని నిన్న మైదుకూరు లో వైసీపీ చేపట్టిన సామాజిక బస్సు యాత్రను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్ పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- గాలివీడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి**

గాలివీడు, నవంబర్ 21(ప్రభాతవార్త):



ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం అని మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. గాలివీడు సచివాలయం-1 పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పాల్గొని కార్యక్రమం యొక్క ఉద్దేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. నాలుగన్నరేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం జగన్ ప్రగతిపథంలో నిలపడాన్ని ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాలకు చేసిన మంచిని గణాంకాలతో సహా వెల్లడించారు. సుపరిపాలన కొనసాగాలంటే సీఎం జగన్‌ను ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే), ఎంపీడీఓ శేఖర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, స్థానిక వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

గాలివీడు, నవంబర్ 21(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని వెలిగల్లు గ్రామ పంచాయతీ ఇందుకూరివాండ్లపల్లె పడమర వైపు గల వెలిగల్లు కాలువ సమీపంలోని కంపచెట్ల కింద పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.21 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

**- సీఐ జీవన్ గంగనాథ బాబు**

రామాపురం, నవంబరు 21, ప్రభాతవార్త: అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగనాథబాబు అన్నారు. మంగళవారం రామాపురం పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఏదైన సమస్యలు సృష్టిస్తే సమాచారం తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి, ఏఎస్సై శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## కుల గణనపై ప్రత్యేక సమావేశం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని స్థానిక ఎంపిడిఒ సమావేశం మందిరం నందు కుల గణనపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. తహశిల్దారు రామ్మోహన్, ఎంపిడిఒ కార్యాలయ అధికారులు పాల్గొని కుల గణనపై సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బందితోను, వాలంటీర్లతోను ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కామేశ్వర్‌రావు, డిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నడింపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం



కలికిరి, నవంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ నడింపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ కార్యదర్శి గాయత్రిలు ట్రాన్స్‌కో అధికారుల సహకారంతో మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైంది. దీంతో స్థానిక సర్పంచ్, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఏఈ స్పందించి మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో మరో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించడంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమంలో సచివాలయం లైన్‌మెన్ నరసింహులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో 104 వైద్య సైవలు



కలికిరి, నవంబరు 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మంగళవారం మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.కావ్యగంధ ఆధ్వర్యంలో 104 వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరంలో రోగులకు, గర్భవతులకు, బాలింతలకు వైద్యాధికారిని చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి వారిని వవైద్యాధికారిణి పలకరించి వైద్యానికి సంబంధించిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్త, 104 పైలట్ సయ్యద్ పాల్గొన్నారు.

# ఈనెల 23న పీలేరులో సర్పంచ్‌ల సమావేశం

కలికిరి, నవంబరు 21, ప్రభాతవార్త: పీలేరులో ఈనెల 23న పీలేరు నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించిన సర్పంచులతో సమావేశం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీ ఎ.రెడ్డిరామ్‌లు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండలాలకు చెందిన సర్పంచులు హాజరుకావాలన్నారు. ఈ సమావేశం మదనపల్లె రోడ్డు మార్గంలోని మయూరి నాట్య కళామండలి మందిరంలో జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనులు ఆకస్మిక తనిఖీ

**ఉపాధిహామీ పీడీ శ్రీమద్దిలేటి**



కేవి.పల్లె, నవంబరు 21 ప్రభాతవార్తః మండలంలోని గర్నిమిట్ట గ్రామ పంచాయతీ దిన్నే హరిజనవాడ నందు ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న చెరువు చుట్టు కందకాల పనిని మంగళవారం పథక సంచాలకులు మద్దిలేటి ఆకస్మికంగా తనికీచేశారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ మన మండలంను కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కావున 100 రోజులు పనిని 150 రోజులుకు పెంచారు. కాబట్టి అందరూ పంచాయతీ నందు కూలీలు ఉపాధిహామీ పథకంలో పనికి రావాలని తెలిపారు. ఉపాధిహామీ పథకంలో రోజుకు కూలి రూ.275లు వస్తుంది. కావున ఒక కుటుంబానికి 100 రోజులు పనిచేస్తే 27200రూపాయలు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. వీరి వెంట క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటోరైటప్ః చెరువు చుట్టూ కందకాల పనిని పరిశీలిస్తున్న పీడీ మద్దిలేటి(1)

# మండల అభివద్దికి సహకరించాలని వినతి



పీలేరు, నవంబరు 21 ప్రభాతవార్తః స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ మంగళవారం ఎమ్మెల్యే స్వగహం నందు మర్యాదపూర్వకంగా కలిసి కలికిరి మండల సమస్యలను వివరించి మండల అబివద్దికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, వేంపల్లె బాలాజీ ఉన్నారు.

# ధర్మం గెలిచింది-అధర్మం ఓడింది గెలిచేది తెదేపానే



**కక్షసాధింపు చర్యలు మానుకోకపోతే**
**తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**
**తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి**

పీలేరు, నవంబరు 21 ప్రభాతవార్తః పట్టణంలో ఆర్టీసీ నల్లగుట్టలో మంగళవారం బాబుషూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొని తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరించి 2024 ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం తెదేపా కైవసం చేయాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో తెదేపా,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## మహిళను అవమానించిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష- రూ.4వేలు జరిమానా

రామాపురం, నవంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని హసనాపురం పంచాయతీ ఎరంగివాండ్లపల్లెకు చెందిన విశ్వనాథరెడ్డి నరసింహారెడ్డిలు ఇంటి గేటు విషయమై ఇద్దరు అన్నదమ్ములు ఘర్షణ పడ్డారని ఈ విషయంపై ఆ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి బాబాయ్ ఆంజనేయులురెడ్డి పెద్దమనిషిగా విశ్వనాథరెడ్డి ఇంటికి వెళ్లి గేటు తొలగించు అని విశ్వనాథరెడ్డిని ఆయన తల్లి రాములమ్మను అడిగారని వారు మధ్యలో మాట రావడంతో ఆంజనేయులురెడ్డి రాములమ్మను కొట్టి ఆమెను అవమానించినందుకు రామాపురం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి లక్కిరెడ్డిపల్లె ఫస్ట్‌క్లాస్ కోర్టు జడ్జి షేక్ ఫైజున్నీసా మంగళవారం కేసు విచారించారు. ముద్దాయి రామాంజులరెడ్డిపై నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.4వేలు జరిమానా విధించారు.

# ఖాజీపేట మండల తెదేపా శ్రేణుల అధ్వర్యంలో పుట్టా జన్మదిన వేడుకలు..

ఖాజీపేటనవంబర్:21ప్రభాత వార్త



ఖాజీపేటమండల కేంద్రంలోని శివ భక్తేంద్ర స్వామి ఆలయంలో మైదుకూరు తెదేపా ఇంచార్జ్ మరియు మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఅనంతరం శివ భక్తేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కెక్ కట్ చేశారు... ఈ కార్యక్రమంలో మండల తేదేపా నాయకులు సారే పిచ్చి నాయుడు. మాజీ సర్పంచ్ కమలాపురం ఫరూక్ అహ్మద్ టిడిపి టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి,నంద్యాల సుబ్బయ్య యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ మామిళ్ళ కృష్ణారెడ్డి,సారే రామానాయుడు, హబీబ్, ఆవుల సుబ్బరాయుడు, రమణయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్, నాయబ్ రసూల్ రామచంద్రారెడ్డి, పి వెంకటరమణ, పల్లె గంగులయ్య దిబ్బగాల విజయ్ పల్లె అనిల్, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తొండూరులో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ



పులివెందుల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గంలోని తొండూరులో మంగళవారం బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంనిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా తొండూరుమండలపరిశీలకుడుమారెడ్డి జయభరత రెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి తనయుడు రామ్ రెడ్డిలు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొండూరు టీడీపీ ఇన్‌ఛార్జి శివమోహన్‌రెడ్డి, కంచిరెడ్డి, తొండూరు నాయకులు రవికుమార్‌రెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి



- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి

వేంపల్లె, నవంబర్ 21, ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. వేములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగాదేవి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు సాంబశివారెడ్డి, ఎంపీడీవో విజయరాఘవరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిస్తే హరిత సంపదను పెంపొందించిన వారవుతారన్నారు. అలాగే ఈ ప్రభుత్వ కళాశాలకు అన్నివిధాలుగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవిశంకర్, శ్రీనివాసులు, బాలయ్య, సుబ్బరాయుడు, అంజాద్‌అలీ, బోధనేతర సిబ్బంది విజయ్, స్వర్ణలత, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వేంపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి.. సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని పాలన సాగిస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులకు చెందిన భవనాలను ఎంపీ ప్రారంభింఆరు. ముందుగా రెడ్డెయ్య కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం బిడాలమిట్టలో పశు ప్రాంతీయ వైద్యశాలను ప్రారంభించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రెండు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్ఆర్ సభా మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, కోఆప్షన్ సభ్యుడు హాసనయ్య, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, మైనింగ్ డైరెక్టరు సల్మా, అయ్యవారిపల్లె సర్పంచి రామగంగిరెడ్డి, రోడ్లు, భవనాలశాఖఈఈసిద్దారెడ్డి, అధికారులు, ఎంపీటీసీలు రహంతుల్లా ఖాన్, హబీబ్, చంద్ర పాల్గొన్నారు.

# గ్రంథాలయ అధికారిణి, ఎంఈవోతో విద్యార్థులు

**గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి**

వేంపల్లె, నవంబర్ 21, ప్రభాతవార్త : విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర భంగా ఎంఈవో మాట్లాడుతూ తాను కూడా గ్రంథాలయాలకు వెళ్లిచదువుకునే వాడినని తెలిపారు. ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వనజకుమారి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూలదుకాణాలపై దూసుకెళ్లిన కారు- నలుగురు మహిళలకు తీవ్రగాయాలు

**కారు భీభత్సంలో గాయపడ్డ క్షతగాత్రులను తెదేపా నేత నల్లారి పరామర్శ**



పీలేరు, నవంబరు 21 ప్రభాతవార్తః పట్టనంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో కారు అదుపుతప్పి పూల అంగళ్లపై దూసుకెళ్లిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు పూలవ్యాపారం చేసుకుంటున్న అన్నపూర్ణ, అమరావతి, అమతవర్షిణి, రాణెమ్మ నలుగురు మహిళలకు తీవ్రగాయాలైయ్యాయి.స్థానికప్రభుత్వాసుపత్రికితరలించి ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం తిరుపతి రూయాకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ లో ఇంటింటికి కరపత్రాలను అందజేస్తూ ఉన్న క్రమంలో ప్రమాదం జరిగిందని తెలుసుకుని ప్రభుత్వాసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. ఘటనా స్థలం చేరుకున్న పోలీసులు జరిగిన ప్రమాదంపైకేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కావాలి ఎమ్మెల్యే చింతల పిలుపు

కలకడ, నవంబరు 21 ప్రభాతవార్తః రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కావాలని వైకాపా నాయకులు పీలేరు ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కలకడలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీ సభ్యులు బూతు లెవల్ లో ప్రభుత్వ పథకాలను వివరించి ఎందుకు జగన్ మళ్లీ రావాలి అనే అంశాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏజెంట్లు సకాలంలోపోలింగ్ బూతుకు చేరుకోవాలని దొంగ ఓట్లును నివారించే వక్చాతుర్యం కలిగి ఉండాలని అలాంటి వారినే ఏజెంట్లుగా నియమించడం జరుగుతుందన్నారు. గ్రామ కమిటీలు చురుగ్గా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

# భూ పంపిణీతో ఎపేదలకు శాశ్వత ప్రయోజనం

**- నిషేధిత భూములకు ఇక నుంచి సర్వహక్కులు- అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే**



రామాపురం, నవంబరు 21, ప్రభాతవార్త: ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకొని హక్కులు లేని రైతులకు భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలానికి సంబంధించి రామాపురంలో జరిగిన అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతగా 189 పట్టాదారులకు గాను 329.12 ఎకరాల విస్తీర్ణపు భూములకు పట్టాలు అందజేసి వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 308 మంది పట్టాదారులకు 296.30 ఎకరాల విస్తీర్ణం రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అరవిందకిశోర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, ఆర్ఐ రవికుమార్, వీఆర్వోలు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యమే బాబు ధ్యేయం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త : ప్రజాసంక్షేమమే టిడిపి ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ 18వ రోజు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు మోడంపల్లె నందు తెలుగుదేశంపార్టీ సంక్షేమ పథకాల మానిపెస్టోను ఇంటింటా ప్రజలకు తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు పాములేటి నరసింహులు, సూర్యనారాయణరెడ్డి, సానెపల్లి రవీంద్రనాథ్రెడ్డి, చాగంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రమణారెడ్డి, ప్రదీప్, రామాంజి, అమిర్, ఆరిఫ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

బ్రహ్మంగారిమఠం , నవంబర్20 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ 50 వ జన్మదిన వేడుకలను మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి కార్యకర్తలతో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మల్లెపల్లె సర్పంచ్ నారాయణ యాదవ్, పూజ శివయ్య యాదవ్ , యల్లటూరి సాంబశివారెడ్డి, బాల గౌడ్, పెసల ఈశ్వర్‌రెడ్డితిప్పన పట్టాబి నాయుడు నర్సన్నపల్లె గంగయ్య, చౌదరివారిపల్లె నాగ చంద్రుడు, తిప్పన జయరాం నాయుడు, ఇటుకల కిశోర్ గౌడ్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఉద్యమ బాట



రాయచోటి, నవంబరు 21, ప్రభాతవార్త: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో ఉద్యమ బాటలో వెళ్తున్నట్లు అన్నమయ్య జిల్లా డీఎంహెచ్‌వోకు శాల్మోహన్ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. జిల్లాలో పని చేస్తున్న 375 మంది సీహెచ్‌వోలు సమ్మె బాటలో వెళ్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా 10 నెలలుగా జీతాలు అందకపోవడం నిర్దిష్టమైన జాబ్ చార్ట్ లేకపోవడం వేతన సవరణ వంటి విషయాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఆందోళనలో వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

## మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్



బి.కొత్తకోట, నవంబరు 21, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీ దిగువ బస్టాండులో స్వచ్ఛ భారత్ పథకంలో వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలని బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం బీజేపీ అన్నమయ్య జిల్లా సెక్రటరీ శోభారాణి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ర్యాలీగా నగర పంచాయతీ కార్యాలయానికి చేరుకొని దిగువ బస్టాండులో మరుగుదొడ్లు లేక మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం ద్వారా 70% నిధులు అందుతున్నాయని వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలని కమిషనర్‌ను కోరారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మనోహర్ స్పందించి వెంటనే మరుగుదొడ్లు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బీజేవైఎం భానుప్రకాష్, మండల నాయకులు ముకుంద, షౌకత్ అలీ, కార్తీక్, గోపీ, బాలాజీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి పథకాలే సీఎం జగన్‌కు శ్రీరామరక్ష

బి.కొత్తకోట, నవంబరు 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తమ పాలనలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని ఆ అభివృద్ధి పథకాలే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో శ్రీరామ రక్షగా నిలుస్తాయని కమిషనర్ మనోహర్ తెలిపారు. సచివాలయ పరిధిలో పల్లెబాట ఇతరత్రా కార్యక్రమాల ద్వారా సీఎంగా జగన్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు చిరస్మరనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమాదేవి, బి.కొత్తకోట వైకాపా కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొల్లమాంబను గుర్తించిన ప్రభుత్వం

### : ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన హనుమంతరావు

బద్వేలు, నవంబర్21 ప్రభాతవార్త : మార్చి 13వ తేదిన కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే చేయాలని ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మొల్లవిగ్రహం వద్ద సభ్యులు , అభిమానుల మధ్య విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ . రాజశేఖర్‌రెడ్డి బద్వేలులో మొల్ల హరిత రెస్టారెంట్‌ను గోపవరం అభివృద్ధికి 2008లో కోటి 17 లక్షలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వారి కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొల్ల మాంబను గుర్తించి ఆమె జయంతిని ప్రభుత్వ పండుగలా చేయాలంటూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో సభ్యులు గురుమూర్తి, శ్రీనివాసులు, మూర్తి, పెంచలయ్య, రమణయ్య, రవికుమార్, అన్వర్ బాష , రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 21, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ మైనార్టీ సంక్షేమశాఖ గిరిజన సంక్షేమశాఖకు సంబంధించిన హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రభుత్వాలు మారుతున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖ హాస్టళ్లలో చదివే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైందని హాస్టళ్లలో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు ప్రవీణ్, నవీన్, విజయ్, చంద్ర, జయన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ మంజూరు

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 21, ప్రభాతవార్త: టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ మంజూరైనట్లు తెలిసింది. గత నెల 28వ తేదీ వైసీపీ ప్రధాన కార్యదర్శి బెనర్జీని టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిముఖ్య అనుచరుడు భరత్‌కుమార్‌రెడ్డి, వాటర్‌ప్లాంట్ రాము దాడిచేసిన సంఘటనలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాత్ర ఉందని కేసు నమోదైంది. వారం రోజుల క్రితం ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు నుంచి మంగళవారం బెయిల్ మంజూరైనట్లు ఉత్తర్వులు అందాయి. నేడు విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## విద్యార్దులకు బహుమతులు పంఫిణీ

ఒంటిమిట్టనవంబర్21ప్రబాతవార్త:గ్రందాలయ వారోత్సవాల సందర్బంగా విద్యార్దులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపోందినవిద్యార్దులకు బహుమతులను ఆందజేశారు. మండలంలోని కోత్త మాదవర ం లో ని గ్రాందాలయంలో వారోత్సవాలను నిర్వ హించారు. ఈసందర్బంగా పలు పాఠశాల విద్యార్దులకు వ్యాసరచన , చిత్రలేఖనం , వకృత్వపోటీలు నిర్వహించారు. ఈపోటీలలో గెలుపోంది నవిద్యార్దులకు కోత్తమాదవరం ఉన్నత పాఠశాలప్రదానోపాద్యాయురాలునాగలక్ష్మి,కోత్తమాదవరం సర్పంచ్‌రామలక్ష్మమ్మల చేతుల మీదుగా పంఫిణి చేశారు. ఈ కార్య క్రమంలోఉన్నత పాఠశాల, సాయివిద్యానికేతన్ పాఠశాల విద్యార్దులు, గ్రందాలయ ఆదికారి సుదాకర్, పల్లె ల చంద్రా, నాగమురళీ తదితరులుపాల్గోన్నరు.

# రామచంద్ర యాదవ్ ఒక పెద్ద సైకో

### - జగన్‌పై ఆరోపణలన్నీ అవాస్తవాలే



పులివెందుల, నవంబర్ 21, ప్రభాతవార్త : భారత చైతన్య యువజన పార్టీపై వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి ఫైర్ అయ్యారు. మంగళవారం ఉదయం వేముల మండలంలోని వేములలో తమ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగాదేవి మాట్లాడుతూ రామచంద్రయాదవ్‌ఒక పెద్ద సైకో అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సోమవారం పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. జగన్‌పై చేసిన ఆరోపణలన్నీ పచ్చి అవాస్తవాలే అన్నారు. చంద్రబాబు, జనసేన, బీజేపీల డైరెక్షన్‌లోనే బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ కేసు పెట్టారన్నారు. జగన్ పాలనీలో నాలుగున్నర సంవత్సరాలుగా అక్రమాలు జరుగుతోంటే ఇంతవరకు గాడిదలు కాస్తున్నారా అంటూ రామచంద్ర యాదవ్‌పై ధ్వజమెత్తారు.. ఈ దుష్టత్రయాన్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మళ్లీ వైకాపా అధికారంలోకి వస్తుందన్న వాస్తవాలు గ్రహించిన రామచంద్రయాదవ్ వంటి దుర్మార్గులు జగన్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని రామచంద్రయాదవ్‌ను గట్టిగా హెచ్చరించారు. పులివెందుల పోలీసుస్టేషన్‌లో జగన్‌పై అసంబద్ధ ప్రకటనలు చేసినందుకు రామచంద్రయాదవ్ వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## జగనన్న పాలనలో పేద కుటుంబాలకు లబ్ధి

దువ్వూరు, నవంబరు 21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరిందని మండల పరిషత్ అధ్యక్షుడు కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ హరినాథరెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామ సచివాలయ పరిధిలో ఏపీకి జగనన్న కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లబసాయిపల్లె పంచాయతీకి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా రూ.17కోట్లు లబ్ధి జరిగిందన్నారు. రైతు భరోసా, పంటల బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, వైఎస్ఆర్ చేయూత, ఆసరాల వంటి పథకాల ద్వారా ఎక్కువ శాతం మహిళలు లబ్ధి పొందారన్నారు. అలాగే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ప్రభఉత్వానిదే అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైఎస్ఆర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టికృషితో లక్ష్యాలు సాధించాలి

దువ్వూరు, నవంబరు 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేసే మండల స్థాయి అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో పని చేసి లక్ష్యాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, స్పందన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వరి, వివిధ శాఖల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

దువ్వూరు, నవంబరు 21, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోని శాఖాగ్రంథాలయంలో ఈనెల 14 నుంచి వారం రోజుల పాటు ఎనిర్వహించిన 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన వివివిధ రకాల ఆటల పోటీలు తదితర వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలుదువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు పీరయ్య అందజేశారు. వారం రోజుల పాటు జరిగిన వారోత్సవాలలో అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొని విజయవంతం చేశారని గ్రంథాలయ అధికారి తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

కడప వైద్యవిభాగం, నవంబరు 21, ప్రభాతవార్త:



కడప నగరంలోని వైఎస్ఆర్ సర్కిల్ దగ్గర పేదలకు దుప్పట్లను మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికి, వర్షానికి, ఎండకు దుప్పట్లు ఎంతో అవసరమన్నారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. చిన్ననాటి నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని కోరుతూ తమ తనయుడు చిన్నారి సొక్ అలీ చేతుల మీదుగా పంపిణీ చేశామన్నారు.

## రాష్ట్ర ముస్లిం నేతలతో సమావేశం..



కడప వైద్యవిభాగం, నవంబరు 21, ప్రభాతవార్త: గుంటూరులోని మంగలగిరి తెదేపా జాతీయ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ముఖ్య నేతలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముస్లిం మైనార్టీ సోదర సోదరులందరూ తెదేపాకు మద్దతు తెలపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు



కడప వైద్యవిభాగం, నవంబరు 21, ప్రభాతవార్త: జగన్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవిరెడ్డిలు అన్నారు. మంగళవారం నగరంలోని 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్ సయ్యద్ జాఫరన్ల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెదేపా ప్రభుత్వంలోనే ప్రజల కష్టాలు తీరుతాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి చంద్రబాబును సీఎం చేయాలని కోరారు. అలాగే చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, జిలానీ, సుబ్బరాయుడు యాదవ్, బిట్టా శ్రీధర్, రాఘవ, కృష్ణారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హోం మంత్రి తక్షణం రాజీనామా చేయాలి

జమ్మలమడుగు, నవంబరు 21, ప్రభాతవార్త: కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరు గ్రామం దళిత యువకుడు బొంతు మహేంద్ర మృతికి కారణమైన హోంమంత్రి తానేటి వనిత వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి పొన్నతోట జయచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక జమ్మలమడుగులో మాలమహానాడు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని వాపోయారు. పోలీసులు చిత్రహింసలకు గురి చేసి మహేంద్ర మృతికి కారణమైన వారిని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల వమానాడు రాయలసీమ జిల్లా కార్యదర్శి పొన్నతోట జయచంద్ర తదితర్లులు పాల్గొన్నారు.

## ఎండీయూ బియ్యం ఆటోలపై ప్రధాని మోదీ ఫొటో ముద్రించాలి



జమ్మలమడుగు, నవంబరు 21, ప్రభాతవార్త: ఎండీయూ బియ్యం ఆటోలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో ముద్రించాలని కోరుతూ జమ్మలమడుగు ఆర్డీవో జి.శ్రీనివాసకు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ కరోనా కష్టకాలంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడొద్దని ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి ఒక్కరికి ఉచితంగా ఐదు కేజీలు బియ్యం లేదా గోధుమలు పంపిణీ చేడం జరిగిందని కావునా తక్షణమే ఆయన ఫొటటో ముద్రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓరుగంటి పెద్దలయ్య, భాస్కర్, సుధాకర్, చెవిటి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే



జమ్మలమడుగు, నవంబరు 21, ప్రభాతవార్త: జమ్మలమడుగు రూరల్ పరిధిలోని గొరిగెనూరు గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ గుద్దేటి హరిత, జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం వారు సీఎం జగన్ సంక్షేమ పథకాల వల్ల ప్రతి పేద వారికి లబ్ధి చేకూరిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరితతో పాటు జేసీఎస్ రూరల్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మత్తయ్య, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ధర్మాపురం శివాంజనేయరెడ్డి, చిన్నయ్య, సచివాలయ కన్వీనర్ ఓబులేసు, సురేష్, వైసీపీ సీనియర్ నాయకులు గోనా చంద్రారెడ్డి, నీలకంఠారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే వైకాపాను ఆదరించండి

రామసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త



రామసముద్రం మంలం చెంబకూరు సచివాలయంలో వైనాట్ 175 కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ జీకే చంద్ర ఎంపిటిసి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. . ఈ కార్యమ్రకంలో నాయకులు సిహెచ్ రామచంద్రరెడ్డి, కేవవరెడ్డి, వైఎస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, గంగాధర్‌నాయుడు, ఆదినారాయణ, రాధారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, క్రిష్ణమూర్తి అంబరీష్, శేఖర్, పోలీస్ సిబ్బంది సచివాయల సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీలో హెచ్ఎంఎం హైస్కూల్ విద్యార్థి ప్రతిభ



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త ఇటీవల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలిలో జరిగిన నేపథ్యంలో రైల్వేకోడూరు మండలంలోని హెచ్ఎంఎం హైస్కూల్లో టి.మద్దిలేటి అనే విద్యార్థి అండర్-14 కబడ్డీ పోటీల్లో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు హెచ్ఎంఎం హైస్కూల్ కరసా ్రండెంట్ హెచ్ఎం వెంకటరమణ,పిఇటిలురాధారాణి, జి.కళ్యాణివర్మలు తెలిపారు. ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో హెచ్ఎంఎం హైస్కూల్ విద్యార్థి విశేష ప్రతిభను కనబరచినట్లు కరస్పాండెంట్ దేవసుందం విద్యార్థి మద్దిలేటి అభినందించారు.

## జగనన్న ఉంటే అభివృద్ధి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి చెందుతారని రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సచివాలయం-1లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, ఇఒ ప్రసాద్, ఎంపిటిసిలు కరిముల్లా, రవూఫ్, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ



కురబలకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :కురబలకోట మండల కార్యాలయంలో కులగణనపై సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 27నుంచి పదిరోజులు పాటు జరిగే కులగణన కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పక్కాగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, తహశీల్దార్, ఎంపిపి, ఎంపిడిఓ, మండల అధికారులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో చికెన్ రూ.130

నిమ్మనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో మంగళవారం చికెన్ ధర భారీగా తగ్గింది. కిలో రూ.120నుంచి 130వరకు అమ్ముతున్నట్లు చికన్ దుకాణ దారులు తెలిపారు. సోమవారం జరిగిన వారపుసంతలో మునగకాయలురూ.20లు చొప్పున అమ్ముతుండడంతో ప్రజలు అధికంగా కొనుగోలు చేశారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు ఎస్ఐ చంద్రశేఖర్

రామసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త :

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి హెల్మెట్ ధరించకపోవిడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ఓవర్‌లోడు, త్రిబుల్‌రైడింగ్ మద్యం తాగి డ్రైవింగ్ చేసి పట్టుబడితే ఎలాంటి వారికైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇలాంటి రూల్స్ పాటించని వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు.

## రిటైర్డు జవాన్ రాజారెడ్డి మృతి



బి.కొత్తకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :

బి.కొత్తకోటలోని పోకనాటి వీధికి చెందిన రిటైర్డు బిఎస్ఎఫ్ జవాన్ కంచి రాజారెడ్డి(54)లు అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. అనారోగ్య కారణంగానే బిఎస్ఎఫ్ జవాన్ ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీవిరమణ చేశారు. ఈ యనకు గత వారం క్రితం గుండెపోటు రావడంతో బెంగుళూరులో చికిత్సలు చేయించి ఇంటికి తీసుకువచ్చారు. అనంతరం సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. మరణవార్త తెలుసుకొన్న బిఎస్ఎఫ్ కలికిరిశాఖ నుంచి ఎస్ఐ తిమ్మారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రాకేష్, రామచంద్రారెడ్డిలు వచ్చి రాజారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌పై టిడిపి, జనసేన హర్షం

### 29నుంచి ప్రజాక్షేత్రంలో చంద్రబాబునాయుడు

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై పట్టణంలో ఉమ్మడి టిడిపి, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంటుతో ఎంతో లబ్ధి పొంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ స్తిరపడ్డారన్నారు. ఎలాంటి ఆదారాలు లేకుండా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇబ్బందులకు గురిచేశారన్నారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసురుని పరిపాలన చేస్తున్నారని రాజకీయంగా ఎదుర్కొలేకనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మలపాటి యశ్వీరాజ్, దొమ్మలపాటి చాణిక్యతేజ్, దేవరింటి శ్రీనివాసులు, కత్తి లక్ష్మన్న, ఆర్‌జె.వెంకటేష్, మేకల రెడ్డిశేఖర్.మునిరాజ, మధు, సోమశేఖర్, తాష్‌బాషా,లతీఫ్, పాకాల నాయుడు, మల్లికార్జున, దారం హరి, తదితరులు పాల్గొన్నారు.

## గల్లి నుంచి ఢిల్లీకి చేరిన వాల్మీక నాయకులు

### ఎస్‌టి రిజర్వేషన్ కోసం గళం విప్పిన వాల్మీకులు



మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త :

ఎస్‌టి రిజరేషన్‌కోసం మదనపల్లె వాల్మీకి నాయకులు ఢిల్లీ చేరి గళం విప్పారు. పార్లమెంటరీ డిప్యూటీ మాజీ స్పీకర్, పంజాబ్ మాజీ స్పీకర్ చరణ్‌జిత్‌ను కలిసి ఏపి రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ జాతీయ అధ్యక్షులు దిల్బాగ్ టంగ్ ఆధ్వర్యంలో ఏపి వాల్మీకి ధర్మసమాజ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్‌న ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు, విజయమోహన్, టేకులపల్లె శ్రీనివాసులు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## బాలకార్మికుల తల్లిదండ్రులకు పోలీసులచే కౌన్సిలింగ్

మదనపల్లెక్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త



ఆపరేషన్ స్వేచ్ఛ స్పేస్‌చే 15మంది బాల కార్మికుల తల్లిదండ్రులకు మదనపల్లె డిఎస్‌పి కేశప్ప కౌన్సిలింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాల కార్మికులు బడిలో ఉండాలని పనిలో ఉండరాదని తదెలిపారు. స్వేచ్ఛస్పేస్4 కార్యమ్రకంనలో ద్వారా పట్టణంలోని వివిద షాపుల్లో పనిచేస్తున్న 18ఏళ్ళ నిండని మైనర్ బాలలను ప్రత్యేక టీమ్ ద్వారా పిలిపించుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ ఆపరేషన్ స్వేచ్ఛ స్పేస్ 4 ద్వారా బాల కార్మికులను పనిలోకి వెళ్ళనీయకుండా సిఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ రమాదేవి బృందం ఆధ్వర్యంలో 14మంది పిల్లలను గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌చార్జ్, రెండవ పట్టణ సిఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ వైకాపావైకాపా మండల కన్వీనర్ మాధవరెడ్డి

మొలకలచెరువు, నవంబర్ 21 ప్రభాతవార్త :

అభివృద్ధికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్‌ని మండల వైకాపా కన్వీనర్ మాధవరెడ్డి, జడ్పిటిసి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుడుపల్లిలో ఏపికు జగన్ ముఖ్యమత్రి ఎందుకు కావాలి అన్నకార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యమ్రకంలో ఎంపిపి సాయిలీల, ఎంపిడిఓ అశ్విని, జేసిఎస్ కన్వీనర్ రవీంద్రారెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**

చెరుకూరి బాషా, తండ్రి చిన్నయ్య, ఇంటి నెం.7-1, ఐసిడియస్ దగ్గర, రాజు కాలని, రాయచోటి, అన్నమయ్య జిల్లా, ఎ.పి., రాయచోటి బస్టాండ్ నుండి తిరుపతికి వెళ్ళడానికి బైక్‌పై పోతుండగా నా పాస్‌పోర్టు పోయినది. నెం. P8046636 దొరికినచో వారు పై అడ్రస్సుకు తెలుపగలరు.

## బూటకపు ప్రచారాన్ని మాని కరువు మండలాలను ప్రకటించండి

### సాగునీటి విడుదలలో

### ఎమ్మెల్యే బూటకపు ప్రచారం తగదు

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భావం కారణంగా పంట పొలాలకు మైలవరం నుండి నీటి విడుదలలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బూటకపు ప్రచారం తగదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం నుండి అధికారులతో మాట్లాడి సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, ఆ నీటిని తానే విడుదల చేయించానని కలెక్టర్ ను కలిసి సన్మానం చేయడం బూటకపు ప్రచారమేనని అన్నారు ఇలాంటి అబద్దాలతో ఎమ్మెల్యే రాచమల్లు రైతులను మోసం చేయలేరని అన్నారు. నిజంగా ఎమ్మెల్యే కు రైతులపై చిత్తశుద్ధి ఉంటే సీఎం జగన్ తో కరువు మండలాలను ప్రకటించే విధంగా చేయాలని ఆయన సవాలు విసిరారు. భవిష్యత్తులో పశువులకు మేత కరువవుతుందని ప్రభుత్వం ద్వారా పశుగ్రాసం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సాగునీరు అందించే నాలుగు ఉపకాలువలతో పాటు మైలవరం ప్రధాన కాలువ లో పూడికతీతలు ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలపై మండిపడ్డారు. గత పదేళ్లుగా ఎవరు ఎమ్మెల్యేగా ఉండి ఏమి చేశావని ప్రశ్నించారు. తన ద్వారానే అంతా జరుగుతుందని రైతులతో కలిసి కలెక్టర్ ను సన్మానం చేయడంలో కేవలం మసిపూసి మారేడు కాయ చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. ఎమ్మెల్యే చెప్పే అబద్దాలు అన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు ఇకనైనా ప్రచార ఆర్భాటాలు మాని పరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని హితవు పలికారు. సమావేశంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న సీఎం జగన్

- భూమిలేని నిరుపేదలకు భూ హక్కును కల్పించిన జగన్ ప్రభుత్వం
- లక్కిరెడ్డిపల్లెలో జరిగిన పేదలకు భూ పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త: భూమి లేని నిరుపేదలకు భూ హక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన లక్కిరెడ్డిపల్లె మండలానికి సంబంధించి భూ పట్టాల పంపిణీలో సినీ నటుడు, దర్శకుడు రచయిత ఆర్.నారాయణ మూర్తి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ, భూములపై సర్వహక్కులు కల్పిస్తూ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు, ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనాం, ఎస్సీ కార్పొరేషన్ భూములు పొందిన వారికి వాటిపై సర్వహక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా ఇచ్చిన పట్టాలను ఏ ఒక్కరూ అమ్ముకోవద్దని కోరారు.

**పేదలను భూ స్వాములను చేస్తున్న సీఎం జగన్**

**- ఆర్.నారాయణమూర్తి**

పేదలను భూస్వాములను చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. పులివెందుల తరహాలో రాయచోటిలోని ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి అభివృద్ధి చేస్తుండడం హర్షణీయమన్నారు. అనంతరం ఆయన పాటపాడి దుమ్ము రేపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, తహసీల్దారు ఉదయశంకర్‌రాజు, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్న, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సుబ్బరాయుడు, వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, గజేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, దపేపల్లి, , వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అధికాపక్షాన్ని విమర్శించడమే

## పనిగా పెట్టుకున్న టిడిపి

### ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 21 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధిని చేయకపోగా అధికారపక్ష వైసిపి ని రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు టిడిపి నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు మంగళవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో సంక్షేమం మాట సరే అభివృద్ధి ఏది అని విమర్శిస్తున్న టిడిపి నాయకులపై ఆయన మండిపడ్డారు. ఆ ప్రాంతంలో ప్రజలు జీవనం కొనసాగించేలా పరిస్థితిని తీసుకువచ్చేందుకు వైసిపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో ఇల్లు కట్టుకునేందుకు మీరు విద్యుత్ శక్తి ఏర్పాటు చేసేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు అనంతరం కాలువలు రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. విశేష స్పందన

పులివెందుల, నవంబర్ 21, ప్రభాతవార్త : పులివెందులలోని బయమ్మతోటలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఛైర్మన్ డాక్టర్ వి.వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిష్కర్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఖాదర్, కాంతమ్మల ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితాను, వాటి మొత్తం రూ.30కోట్లకు సంబంధించిన బోర్డింగ్‌ను, పార్టీ జెండాను మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలరు కోడిరమణ, గాజుల శైలజ, రవి, డేనియల్‌బాబు, పద్మనాభరెడ్డి, కిరణ్, పార్టీ నాయకులు లాయర్ ఓబుళరెడ్డి, రసూల్, యేర్ల వెంకట సుబ్బయ్య, సిద్దయ్య, సోఫాల వీరా, బ్యాటరీ ప్రసాద్, కొంగనపల్లె రవి, ఆకుల సుభాష్, శ్రీరాములు, చాగలేటి జయ, గంగిరెడ్డి, నాయుడు, సప్లయర్స్ మధు, సచివాలయ కన్వీనర్లు సోమశేఖర్, నవీన్, గృహసారథులు, సిబ్బంది పాల్గొని

## సిఎం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త పాదయాత్రలో సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కల పరిష్కారానికే ఈనెల 27, 28న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమంలో సిహెచ్ ఓబయ్య, సి.తిరుపాలు, మధు, ప్రసాద్, కె.తిరుపాలు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారున్నారు.

## వాసవి అపార్ట్‌మెంటు వద్ద డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేయాలి

**:10 సంవత్సరాలుగా అపార్ట్‌మెంటు వద్ద డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులు**

**:డ్రైనేజీ కాలువ నిర్మాణానికి కృషిచేయాలని ఎమ్మెల్సీకి వినతి**

బద్వేలుఅర్బన్ నవంబర్21 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులోని వాసవి అపార్ట్‌మెంటు వద్ద సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్ట దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా మున్సిపాలిటీ వారుఅవసరమైన కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో ఇప్పటికీ పలు దఫాలుగా సంబంధిత నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎలాంటి ప్రయోజనం లేదని వాసవి అపార్ట్‌మెంటు అధ్యక్షులు పీవీఎస్ .ప్రసాద్, సెక్రటరీ తుమ్మలపెంట సురేష్ బాబు, దొంతంశెట్టి సురేష్ కుమార్, పత్తి నాగేంద్ర ప్రసాద్, సునీల్‌కుమార్, చాటకొండు వెంకటసుబ్బయ్య, సగళాసురేష్ బాబుతో పాటు పలువురు అపార్ట్‌మెంటు వాసులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, రాగిమాను ప్రతాప్‌కుమార్ , శివయ్య, మౌలాలితో పాటు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ వాకమళ్ల బాబుతో పాటు పలువురు ఆర్యవైశ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ బెయిల్ చంద్రబాబునాయుడకు మంజూరు చేసినందుకు ప్రార్థనలు

రాయచోటి రూరల్, నవంబరు 21, ప్రభాతవార్త: సీఎం జగన్ పెట్టిన దుర్మార్గమైన కేసు న్యాయం ముందు నిలవదని గాజులపల్లె ఖాదర్ బాషా అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల న్యాయం గెలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాదరపల్లి మండల అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, మాజీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అమీర్జాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అతావుల్లా, పటాన్ మహబూబ్ అలీ, జయరాం, నవీన్ రాయల్, తెదేపా నాయకులు రఫీ, మల్సూర్ హాజీ సర్దార్ మహబూబ్ అలీ, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ముగిసిన నామా

## ఎరుకలయ్య స్వామి ఆరాధనోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త: స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో జరుగుతున్న నామా ఎరుకలయ్య స్వామి ఆరాధనోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. నామా ఎరుకలయ్య నామా కమలాక్షమ్మ ఆరాధన ఉత్సవాలు చివరి రోజున భక్తి ప్రచారకులు హరికథారత్న స్వర్ణ కంకణ గ్రహీత యడవల్లి రమణయ్య భాగవతార్ చే హరికథా కాలక్షేపం నిర్వహించారు. అదేవిధంగా శ్రీవిజయేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం



ప్రొద్దుటూరు నవంబర్ 21 ప్రభాతవార్త ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ లో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి మోనికా రెడ్డి రెడ్డి సోదరి హరితారెడ్డి లు మంగళవారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూటూరు అల్లా బకాష్, జూటూరు పీరా, హుస్సేన్ భాష, భగత్ సింగ్ కాలనీ డాక్టర్ గౌస్,మల్లెల భాస్కర్ రెడ్డి, జూటూరు దస్తగిరి, గోపవరం గఫర్‌భాష,హాజీవల్లి,కంబమ్‌రామాంజనేయరెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలునందమూరిఅభిమానులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

### తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ గిరీష్ పీఎస్**



రాయచోటి, నవంబరు 21, ప్రభాతవార్త: జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులు దీనిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఓటరు జాబితా సవరణపై తహసీల్దార్లు, బీఎల్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎటువంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలన్నారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వహించాలని ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జరియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 మంది

## బాలికలకు పరీక్ష ఫీజుకు సాయం



రాయచోటి రూరల్, నవంబరు 21, ప్రభాతవార్త: రాయచోటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న 22 మంది పేద బాలికలకు మంగళవారం జరియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ఫీజును చెల్లించారు. ఈ సందర్భంగా ఆర్థిక సమస్యతో పరీక్ష ఫీజు కట్టలేని బాలికలను గుర్తించిన జరియా ఫౌండేషన్ వారు రూ.15500 చెక్కును మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జరియా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎంఓ హసం రియాజుర్ రెహమాన్, జరియా ఫౌండేషన్ సభ్యులు మొహమ్మద్ అలీ, మన్సూర్, కైసర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లల

## విద్యాభివృద్ధికి రాష్ట్రష ప్రభుత్వం చేయూత

**- జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్**



రాయచోటి రూరల్, నవంబరు 21, ప్రభాతవార్త: ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. . ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీరాం పురుషోత్తం, సమగ్ర శిక్ష విద్యాశాఖ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సివి రామన్ కు నివాళులు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త : స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం సర్ సివి రామన్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వల్లపురెడ్డి సూరారెడ్డి, కోరా పెద్ద ఓబుళరెడ్డి, కొత్తపల్లె రామకృష్ణ, విశ్రాంత అధ్యాపకులు కోటా ఓబుళరెడ్డి, అధ్యాపకులు కాపన రమణ, తదితరులు పాల్గొన్నారు.

### టిప్పర్‌ను ఢీకొన్న కారు- ఇద్దరికి తీవ్ర గాయాలు

రామాపురం, నవంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలో నీలకంఠారావుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి ఆగి ఉన్న టిప్పర్‌ను కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. గాయపడిన వారు వీరబల్లికి చెందిన జాఫర్, మస్తాన్‌లుగా గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థికి ప్రోత్సాహకం



కడప వైద్యవిభాగం, నవంబరు 21, ప్రభాతవార్త: కడప నగరంలోని రాజు హైస్కూలుకు చెందిన నందిమండలం శివ ధరణి పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించినందుకు బీసీ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్, రాజు హైస్కూలు కరస్పాండెంట్ శ్రీమతి పార్వతమ్మలు మెమెంటో, పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింహులు, బొజ్జా ఓబయ్య, బీసీ సంక్షేమ వేదిక నాకులు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎ.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడుకు
### రెగ్యులర్ బెయిల్ రావడం పట్ల సంబరాలు- తెదేపా నాయకులు



కడప వైద్యవిభాగం, నవంబరు 21, ప్రభాతవార్త: తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడకు రెగ్యులర్ బెయిల్ రావడం పట్ల టీడీపీ సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, నాయకులు మామిళ్ల శివ, మేకల వెంకటేష్ యాదవ్, నాసర్ అలలీ, నాగేంద్ర నాయుడు, ఓబుల్‌రెడ్డి, చిప్పగిరి శీను, మీనాక్షి, ఉమాదేవి, మల్లేశ్వరి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

వేంపల్లె, నవంబర్ 21, ప్రభాతవార్త : విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రిజర్వేషన్లు ఉంటేనే మనుగడ

పులివెందుల, నవంబర్ 21, ప్రభాతవార్త : షెడ్యూల్డు కులాలు, తెగలకు రిజర్వేషన్లు ఉంటేనే మనుగడ ఉంటుందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. మాదిగ కురుక్షేత్ర మహా సంగ్రామం అన్ని జిల్లా కలెక్టరు కార్యాలయాల ముందు సామాజిక న్యాయ పోరాట ధర్నాలో భాగంగా మంగళవారం పులివెందులలో కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య, క్రిష్ణమూర్తి మాదిగ, డప్పు, చర్మకారుల రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబకపల్లె అంఇమాదిగ, రామయ్యగారి శ్రీరాములు మాదిగ, ప్రతాప్ మాదిగ, శివమాదిగ,మాదిగ,జంద్యాల అరవింద్ మాదిగ, పి.హరిమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో

## ఇంటింటిలో భగవద్గీత పారాయణం

బద్వేల్ అర్బన్ నవంబర్ 21 ప్రభాతవార్త : ఇంటింటికి భగవద్గీత ఇంటింటికి రామకృష్ణ సందేశము అనే కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.మన సనాతన ధర్మము ధర్మము యొక్క విలువను తెలుసుకునే తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఒక 15 రోజులపాటు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడానికి రామకృష్ణ సేవా సమితి పూనుకునిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ చెన్నంపల్లె పాఠశాల హెచ్ఎం చక్రపాణి కొండారెడ్డి కొలిశెట్టి నాగరాజా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు అంకయ్య, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, కొండారెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాస ట్రేడర్స్ పార్ట్నర్ సుంకు రామకృష్ణ, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజా, ఉపాధ్యాయుడు చిన్ని వెంకటేశ్వర్లు, వల్లంకొండు ధనలక్ష్మి పబ్బతి వసంత లక్ష్మి, కొండపల్లి సుగుణ, రజిని తో పాటు రామకృష్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

మైదుకూరు నవంబర్ 21, ప్రభాత వార్త,,

మైదుకూరులోని శివుని మాన్యం వీధిలో 19వ తేదీన జరిగిన చోరీ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివుని మాన్యం వీధిలో ఉన్న ముద్దం శ్రీదేవి (భర్త సుబ్బరామయ్య )అనే మహిళ ఇంటి కింది పోర్షన్ లో నివాసం ఉంటున్న హుస్సేన్ భాష కుమారుడు మహబూబ్ హుస్సేన్, అతని మేనల్లుడు షేక్ ఆఫన్, ఎల్లాల చంద్రమోహన్ అనే ముగ్గురు ముద్దం శ్రీదేవి ఊరు వెళ్లిన సమయంలో ఇంటి తాళాన్ని కోసి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న 15 తులాల బంగారు ఆభరణాలు, 30 వేల రూపాయల నగదును చోరీ చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 15 తులాల బంగారం, ఒక మోటారు బైక్ను స్వాధీనం చేసుకున్నారు .చోరీకి గురైన మొత్తం రూ. 9 .80 లక్షలకు గాను ,రూ .9 .60 లక్షలను రికవరీ చేసినట్లు సి ఐ మస్తాన్ తెలిపారు..

## క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం

బద్వేలుఅర్బన్ నవంబర్21 ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన టీబి ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా మంగళవారం స్థానిక సీమాంక్ ఆసుపత్రిలో బద్వేలు టీబీ యూనిట్ సూపర్‌వైజర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పవర్ గ్రిడ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం టీబీ వ్యాధి సూపర్‌వైజర్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ క్షయవ్యాధి కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి టీబీవ్యాధి బారిన పడిన పేషంట్ ఖాతాలో నెలకు రూ.500 పోషకాహారం కంద అందజేస్తుందన్నారు. సమాజాన్ని టీబీ వ్యాధి నిర్మూలన చేయడమే లక్ష్యమన్నారు.

### సామాజిక సాధికారత
### బస్సు యాత్రను విజయవంతం చేయండి

**- వైఎస్ఆర్‌టీయూసీ నేతలు జాషువా, ఏ-1 నాగరాజులు**



కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి కార్మిక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఆటో డ్రైవర్లకు, డ్వాక్రా మహిళలకు, తోపుడు బండ్ల వ్యాపారులకు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారులకు మంగలి పని చేసుకునే కార్మికులకు, పాస్టర్లకు ప్రోత్సాహకాలు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని వైఎస్ఆర్‌టీయూసీ కడప జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, కడప నగర అధ్యక్షులు ఎ1 నాగరాజులు అన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేశారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఫకృద్దీన్, రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, జిల్లా నాయకులు శ్రీరాములు, సుదర్శన్ రాయల్, సెల్వం ఆచారి, ఈశ్వర్‌బాబు, ఈశ్వరయ్య, మరియలు, శ్రీదేవి, నరసింహా, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఆర్పీపై ఆరోపణలు సరికాదు



కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త: మాకు అండగా, తోడుగా ఉంటూ మా కుటుంబాలు అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఆర్పీ బోనం రాజేశ్వరిపై తప్పుడు ఆరోపణలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని మదర్ థెరిసా ఎస్ఎల్ఎఫ్ సంఘం మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళా కబడ్డీ జట్టు
## ఎంపికలకు విశేష స్పందన

కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా గోనగండ్లలో ఈనెల 29 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు జరుగుతున్న 70వ ఆంధ్ర స్టేట్ సీనియర్ ఇంటర్ జిల్లా ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ కోసం జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక ప్రక్రియ మంగళవారం స్థానిక డీఎస్ఏ ఇండోర్ స్టేడియం కబడ్డీ మ్యాట్‌పై కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల ఎంపిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు జిల్లా నలు మూలల నుంచి సుమారు 80 మందికి పైగా ఔత్సాహిక కబడ్డీ క్రీడాకారినిలు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అరుణకుమారి హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్ఏ సీనియర్ కోచ్ అమృత్‌రాజ్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సుబ్బయ్య, అధ్యక్షులు రవీంద్రారెడ్డి, కబడ్డీ కోచ్ ఆర్వీ శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయినీ నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు.

### చల్లా రామకృష్ణారెడ్డి మృతి బాధాకరం

**- ఎమ్మెల్యే కొరముట్ల**



ఓబులవారిపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త: వైసీపీ సీనియర్ నాయకులు చల్లా రామకృష్ణారెడ్డి ఆకస్మిక మృతి బాధాకరమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా వైసీపీ అభివృద్ధికి దోహదపడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ

- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు- సీఐ మధుసూదన్‌రెడ్డి

ఓబులవారిపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా సీఐ మధుసూదన్‌రెడ్డి ట్రాఫిక్ నియంత్రణపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం మండల పరిధిలోని మంగంపేట కడప – చెన్నై ప్రధాన రహదారిలో ట్రాఫిక్ యాడ్స్ పెట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టారు. అంతేకాకుండా నియంత్రణ రేఖలు దాటకుండా స్టాఫ్ రేట్స్ వాహనాలు ఢీకొట్టకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆగిన వాహనాల డ్రైవర్లకుఅవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### బద్వేలు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వన భోజన

### మహోత్సవం జయప్రదం చేయండి

26వ తారీఖున సత్యా టౌన్‌షిప్‌లో వన భోజన మహోత్సవం

బద్వేలు అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్యవైశ్యులందరి ఆధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఈ నెల 26వ తారీఖున ఆదివారం ఆర్యవైశ్య కార్తీక ద్వితీయ వన భోజన మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, మదళ్ళపల్లె సునీల్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, తులసి వెంకటశివనారాయణ, కొండపల్లి సుభాష్ కుమార్, వల్లంకొండు వెంకటరమణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి సత్యనారాయణ అన్నారు.